**.... నిపుణ పేజీల్లో ....**

- టైడల్ అడవులకు మరో పేరేమిటి?
- మీథేన్ జీవితకాల పరిమితి ఎన్నేండ్లు?
- ప్రపంచ ఓజోన్ దినం ఎప్పుడు జరుపుతారు?
- 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్'ను కనుగొన్న శాస్త్రవేత్త?
- భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు కారణమైన ఫ్యాక్టరీ?

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

- విదేశీ పౌరసత్వాల్లో భారతీయులే టాప్
- కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో మరో కుంభకోణం
- చార్‌ధామ్ యాత్ర నవంబర్ 18న ముగింపు
- పొగమంచు ఎఫెక్ట్.. 158 వాహనాలు ఢీ
- 76 ఏండ్ల తర్వాత కలిసిన అక్కాతమ్ముడు

-లోపలి పేజీల్లో..

బుధవారం WEDNESDAY 25.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12 +16/12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 120 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

బుధవారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-48. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి పగలు 12-33. నక్షత్రం: శతభిషం పగలు 1-30 వరకు. వర్జ్యం: రాత్రి 7-22 నుంచి రాత్రి 8-50 వరకు. రాహుకాలం: పగలు 12-00 నుంచి పగలు 1-26 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-36 నుంచి పగలు 12-23 వరకు. అమృతకాలం: ఉదయం 6-53 నుంచి ఉదయం 8-21 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కేసీఆర్ బీమా..

దేశంలోనే తొలిసారి ప్రతి పేద కుటుంబానికి ఇన్సూరెన్స్

# మరో చరిత్ర

## సంక్షేమ భారతాన సరికొత్త అధ్యాయం

*ఏ కారణంతోనైనా రైతు మరణిస్తే ఆ కుటుంబం ఆగం కావొద్దు. అందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబీమా పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రైతు మరణించిన పది రోజుల్లోనే ఆ ఇంటికి రూ.5 లక్షల చెక్కు వస్తుంది. నా జీవితంలో నేను చేసిన అత్యంత గొప్ప పనిగా దీన్ని భావిస్తున్నా.*

*-2018-19లో రైతుబీమా ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్*



**కేసీఆర్ మాటంటే మాటే**

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పథకాలు కనబడవు. సంక్షేమ ఫలాలు కనబడతాయి. అందులో ఎన్నికల లాభం కనబడదు. ప్రజలపై కేసీఆర్‌కు ఉన్న బాధ్యత కనబడుతుంది. అందుకే.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఒకదానికి మించి ఒకటిగా ఉన్న హేమా'హామీలు' ఎన్నో..

*రాష్ట్రంలోని పేద కుటుంబాలకు బీమా భరోసా ఇస్తున్నారు కేసీఆర్. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి.. సుమారు 93 లక్షల కుటుంబాలను పాలసీ పరిధిలోకి తేవడం సాధారణ విషయం కాదు. ఇది చారిత్రకం. ప్రతి కుటుంబానికి బీమా దేశంలోనే తొలిసారి. ఇది భారత సంక్షేమరంగాన శిఖరాయమాన హామీ.*

కొందరు తెలివిడిలేని విపక్ష నేతలు.. 'చచ్చిపోతే పరిహారం ఇస్తరట' అంటూ ఏదేవో మాట్లాడుతున్నరు. కేసీఆర్ హామీలతో వారిలో కలిగిన భయం నుంచి వస్తున్న మాటలవి. వారి వాదన నిజమైతే.. ప్రపంచంలో 'బీమా' అన్న పదమే అవసరం లేదు. ఇన్సూరెన్స్ కంపెనీలూ అనవసరం. బీమా హామీ కాదు.. ధీమా! పేద కుటుంబానికి ఒక భరోసా. ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేని దశలో అది ఒక రక్షణఛత్రం. ఇటు ప్రజలకేకాదు, అటు ప్రభుత్వరంగ బీమా సంస్థ ఎల్ఐసీ రక్షణకు బాధ్యతగల పార్టీగా బీఆర్ఎస్ ఇస్తున్న హామీపత్రం.



- పైసా ఖర్చు లేకుండా 5 లక్షలు అందినయ్

*నా భర్త బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడు. వైద్య ఖర్చులకు రూ.3 లక్షలు అప్పు చేసిన. ఆయన చనిపోయిన 15 రోజుల్లోనే రైతుబీమా కింద రూ.5 లక్షలు అందినయ్. సీఎం కేసీఆర్ సాయం జన్మలో మర్చిపోం. ఆ పైసలే రాకపోతే దినాలకు, వైద్యం కోసం చేసిన ఖర్చుకు మా భూమంతా అమ్మేవాళ్లం. ఇప్పుడు పొలం నిలబడ్డది, వ్యవసాయం చేసుకుంటున్నం. ఇప్పుడు పేద కుటుంబాలన్నింటికీ కేసీఆర్ బీమా ఇస్తాననడం చాలా సంతోషం.*

–పడిగల రాజ్యం, యం.వెంకటాయపాలెం (ఖమ్మం)

- ఎన్నికల మ్యానిఫెస్టోలో కేసీఆర్ మార్కు పథకం
- భారత పాలనా రంగానికి మళ్లీ దిక్సూచిగా బీఆర్ఎస్
- కేసీఆర్ బీమాతో 93 లక్షల కుటుంబాలకు భరోసా
- ఇప్పటికే రైతు, చేనేత, మత్స్యకారులకు బీమా అమలు
- కేసీఆర్ బీమాతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఖర్చు
- అయినా ధీమా కల్పిస్తామని సీఎం కేసీఆర్ హామీ
- ప్రభుత్వరంగ బీమా సంస్థ ఎల్ఐసీకి జవ సత్వాలు

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం ప్రారంభించినా ఓ సంచలనమే. ఏ కార్యక్రమం చేపట్టినా దేశ పాలనా రంగ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించేదే. ఏ పని మొదలు పెట్టినా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు నూతన మార్గదర్శిగా నిలిచేదే. ఎందుకంటే ఆయా పథకాలు, కార్యక్రమాలన్నీ ప్రజలే కేంద్రంగా రూపుదిద్దుకుంటాయి. వారి అవసరాలను తీర్చేవిగా, జీవన స్థితిగతులను మార్చేవిగా ఉంటాయి. ఇందుకు ఆసరా > 2వ పేజీలో

**రైతుబీమా**


ఆరేండ్ల ప్రీమియం **రూ.6,861 కోట్లు**
పరిహారం అందిన కుటుంబాలు **1.08 లక్షలు**
అందిన బీమా పరిహారం **రూ.5,402 కోట్లు** (రూ.5 లక్షల చొప్పున)

**చేనేత బీమా**

చెల్లించిన ప్రీమియం: **రూ.19.5 కోట్లు**
పాలసీదారులు: **36 వేల మంది**
అందిన బీమా సొమ్ము: **50 కుటుంబాలు**
అందిన బీమా పరిహారం: **రూ.2.5 కోట్లు**

**మత్స్యకారులకు బీమా**

లబ్ధిదారులు: **3.73 లక్షల మంది**
ప్రీమియం: **రూ.1.50 కోట్లు** (ఈ ఏడాది)



## కాంగ్రెస్ గెలుపు కోసం...

# దేశమే పణం

ఎన్నికల కోసం కాంగ్రెస్ ఎంతకైనా దిగజారుతున్నది

దేశం నాశనమైనా తాను గెలవాలన్నదే ఆ పార్టీ నైజం

## కేసీఆర్ సర్కారు అభివృద్ధి నమూనా ఆదర్శం: జేపీ

*సంపాదన పెంచేవారిని ఎన్నుకోకపోతే ఎల్లకాలం పేదలు.. పేదలుగానే మిగిలిపోతారు. ఉన్న రాజకీయ నాయకుల్లో ఎవరు మంచి చేస్తారు? సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎవరు అందిస్తున్నారు? ఎవరైతే పిల్లల విద్యపై దృష్టిపెట్టి వారిని బాగు చేస్తున్నారు? ఎవరైతే పెట్టుబడులు తీసుకొస్తారు? పరిశ్రమలను ఎవరు ప్రోత్సహిస్తారు? పిల్లలకు ఉపాధి అవకాశాలను ఎవరు పెంచుతారు? ప్రజారోగ్యంపై ఎవరు దృష్టిపెట్టారు? అనేది గమనించి వారికి మాత్రమే ఓటు వేయండి.*

*-జయప్రకాశ్ నారాయణ*

> 2

- సంపద పెంచాలి.. వాటిని పేదలకు పంచాల్సిందే
- అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా తెలంగాణలో పాలన
- నూటికి నూరుశాతం బీఆర్ఎస్‌ను అభినందించాల్సిందే
- విభజన తర్వాత అందరిపైనా కేసీఆర్ సమదృష్టి
- సంక్షేమానికి పెద్దపీట వేయకుండా పాలన అసాధ్యం
- అణగారిన వర్గాలకు భవిష్యత్తుపై నమ్మకం కలిగించాలి
- గెలిచిన తర్వాత ఏం చేస్తారో చెప్పేందుకే ఎన్నికలు
- కేంద్రంలో ఆర్థిక పరిస్థితి అంతా పైన పటారమే
- మంత్రి కేటీఆర్‌కు రాజకీయాల్లో అపార అనుభవం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఇష్టాగోష్ఠిలో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ

## హైదరాబాద్‌కు నేను ఫిదా

- నాకు ఇక్కడే ఉండిపోవాలనిపిస్తున్నది
- పదేండ్లలో రూపురేఖలు మారిపోయాయి
- భాగ్యనగరం విదేశాలను తలపిస్తున్నది
- ఇంత అభివృద్ధిని ఎన్నడూ చూడలేదు
- బీజేపీ ఎంపీ సన్నీడియోల్ వ్యాఖ్య > 10



*గతంలో ఎన్నోసార్లు హైదరాబాద్ వచ్చాను. కానీ ఇంత అభివృద్ధిని గతంలో చూడలేదు. 1990-2000 మధ్యకాలంలో చూసిన హైదరాబాద్‌కు ఇప్పటికీ ఎంతో తేడా ఉంది. ఇక్కడున్న అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అభివృద్ధి చూస్తుంటే ఇక్కడే స్థిరపడాలని అనిపిస్తున్నది. - సన్నీడియోల్*




## వస్తోంది.. కేన్స్ టెక్నాలజీ

- కొంగరకలాన్‌లో ప్లాంట్ కోసం భూమిపూజ
- 3 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్న సంస్థ
- 2,000 మందికి ఉద్యోగావకాశాలు
- రాష్ట్రంలో సెమికండక్టర్ల తయారీకి ఉత్సాహం > 11



## ఇంటర్‌లో ఒక ఇంటర్నల్ రద్దు

- ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష తొలగింపు
- ఇంగ్లిష్‌లో ప్రాక్టికల్స్ నేపథ్యంలో నిర్ణయం > 4



రాఘవేంద్రకుమార్‌ను సన్మానిస్తున్న రైతు సంఘం జాతీయ నాయకుడు కోటపాటి నరసింహనాయుడు

# మేలుకోరే ప్రభుత్వాన్ని వదులుకోకండి

## బీఆర్ఎస్ కోసం యూపీ రైతు రాఘవేంద్ర కుమార్ ప్రచారం

- ఇక్కడి పథకాలకు ఆకర్షితుడైన దళిత నేత.. నెల రోజులుగా మకాం వేసి ప్రచారం
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్న రైతు నేత

హైదరాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితుడైన ఉత్తరప్రదేశ్ రైతు నాయకుడు, దళిత ఉద్యమకారుడు రాఘవేంద్ర కుమార్ తెలంగాణలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రైతులపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, పథకాల గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. జీహెచ్ఎంసీ సహా జిల్లాల్లోనూ నెల రోజులుగా ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నారు. విషయం తెలిసిన దక్షిణ భారత రైతు సంఘం అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు ఆయనను సత్కరించారు.

**ఇలాంటి ప్రభుత్వాన్ని వదులుకోకండి**

తెలంగాణలో రైతు సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం ఉందని, అది వారి అదృష్టమని రాఘవేంద్రకుమార్ పేర్కొన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని వదులుకోవద్దని కోరారు. రైతుల క్షేమాన్ని కోరే బీఆర్ఎస్ లాంటి ప్రభుత్వం తమకు లేదని, తమ రాష్ట్రంలో దళితులు, రైతులు ఇంకా కష్టాలు పడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కనుక అధికారంలోకి వస్తే ఈ పథకాలను అమలు చేస్తుందో.. లేదోనని అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని హైదరాబాద్ సహా రాష్ట్రంలో స్థిరపడిన యూపీ వాసులకు ఆయన సూచించారు.



## గుజరాత్‌లో కూలిన మరో వంతెన

- ఇద్దరు దుర్మరణం
- 22 నెలల్లో కూలిన పది బ్రిడ్జీలు > 7



కరెంటు కోతలను నిరసిస్తూ కేఫ్‌ప ఆధ్వర్యంలో నినాదాలు చేస్తున్న రైతు నాయకులు

# కరెంట్ అడిగిన పాపానికి కర్ణాటకలో రైతుల అరెస్ట్

- కాంగ్రెస్ సర్కారు దుర్మార్గం.. నిరసనలపై ఉక్కుపాదం
- రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన సిద్ధరామయ్య ప్రభుత్వం
- గంట కూడా కరెంట్ ఇవ్వట్లేదని అన్నదాతల ఆగ్రహం
- బెంగళూరు-మైసూర్ రహదారి దిగ్బంధించిన రైతన్నలు
- కేఎఫ్‌ప అధ్యక్షుడు శాంతకుమార్ సహా పలువురి అరెస్ట్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో రైతన్నల పరిస్థితి దారుణంగా తయారైంది. మునుపటి బీజేపీ '40 శాతం కమీషన్ సర్కారు'తో విసిగివేసారి కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. కరెంట్ కోతలతో రాష్ట్రాన్ని హస్తం పార్టీ అంధకారంలోకి నెట్టింది. వేలాది ఎకరాల్లో పంటలు > 12వ పేజీలో

**మొన్నటి హామీ తూచ్**


## మళ్లీ గెలిపిస్తేనే చేస్తాం > 7

- రుణమాఫీపై ఛత్తీస్‌గఢ్ సీఎం బఘేల్ అవే అబద్ధాలు
- మళ్లీ అధికారమిస్తే సంపూర్ణ రుణమాఫీ అంటూ హామీ
- 2018లో చేసిన మోసాన్ని గుర్తుచేసుకొంటున్న రైతన్న
- కాంగ్రెస్‌కు ఇంకోసారి ఓటేయబోమంటూ ప్రమాణాలు
- తెలంగాణలో సంపూర్ణ రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్



## బంగాళాఖాతంలో 'హమూన్'

- తుఫాన్‌గా మారిన అల్పపీడనం
- బుధవారం తీవ్ర తుఫానుగా మారుతుందని అంచనా > 4



## వచ్చే వారం నుంచి పత్తి కొనుగోళ్లు

- మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు
- రాష్ట్రంలో 350 కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు
- ప్రస్తుతం పత్తికి మద్దతు ధరను మించి మార్కెట్ రేటు
- మార్కెట్‌లో ధర పడిపోతే మద్దతు ధరతో కొనుగోలుకు సర్కారు చర్యలు > 4

## కాళేశ్వరం ఆయకట్టుకు ఢోకా లేదు

- పిల్లర్ కుంగినా.. నీళ్ల పంపింగ్ ఆగదు
- బరాజ్‌లో కాఫర్ డ్యామ్ నిర్మించే అవకాశం
- యథావిధిగా ఈ ఏడాది కూడా సాగునీరు
- నీటిపారుదల రంగ నిపుణుల భరోసా > 3

